

# డిగ్రీ కాదు..

# నైపుణ్యమే కీలకం..

**సత్తా ఉంటేనే కాలేజీలకు గుర్తింపు**

**బిల్డింగులు కాదు.. ఫ్యాకల్టీ ఉండాలి**

**మెరుగైన నైపుణ్యమే గీటురాయి**

**ఈ దిశగా సాంకేతిక విద్యకు మెరుగులు**

**'సాక్షి'తో జేఎన్టీయూ హెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి**

---

# జేఎన్‌టీయూ ఉపకులపతిగా కిషన్‌కుమార్‌రెడ్డి

## బాధ్యతల స్వీకరణ



వీసీని అభినందిస్తున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ-హైదరాబాద్ ఉపకులపతిగా ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. సెర్చ్ కమిటీ సిఫార్సు చేసిన వారిలో కిషన్‌కుమార్‌రెడ్డి పేరును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించడంతో, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌ఛార్జి వీసీ బాలకిష్టారెడ్డి, రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావుతో సహా అన్ని విభాగాల డైరెక్టర్లు, అధ్యాపకులు ఆయనకు స్వాగతం పలికారు. కిషన్‌కుమార్‌రెడ్డి జేఎన్‌టీయూలోనే మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యుడిగా, రెక్టార్‌గా పనిచేసి పదవీవిరమణ పొందారు. 2016 ఆగస్టు నుంచి 2018 ఏప్రిల్ వరకు గుజరాత్‌లోని పండిట్ దీన్‌దయాళ్ పెట్రోలియం వర్సిటీకి, 2019 జనవరి నుంచి 2019 మార్చి వరకు ఒడిశాలోని గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీకి వీసీగా సేవలందించారు. దిల్లీలోని ఏఐసీటీఈలో రీసెర్చ్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్‌కు అడ్వైజర్‌గా, హైదరాబాద్‌లోని ల్యాబ్ రీసెర్చ్ కౌన్సిల్, డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీస్ సభ్యుడిగా వ్యవహరించారు.

---



కొత్త వీసీకి స్వాగతం వర్సిటీ పలుకుతున్న అధికారులు

# జేఎన్‌టీయూ వీసీగా కిషన్‌కుమార్‌రెడ్డి

**16 ఏళ్ల తర్వాత వర్సిటీ ప్రొఫెసరే ఉపకులపతిగా..**

**హర్షం వ్యక్తం చేస్తున్న సిబ్బంది**



## Prof T Kishen Kumar Reddy appointed as V-C, JNTUH

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana government appointed Prof T Kishen Kumar Reddy as the Vice-Chancellor of Jawaharlal Nehru Technological University (JNTU) Hyderabad.

An order to this effect has been issued by Higher Education department secretary Dr Yogita Rana. Prof Reddy has been given a three-year tenure from the date of his appointment.

According to officials, he also served as the Director Affiliation and Academic Audit Cell, JNTU-Hyderabad between 2009 and 2012 and Rector JNTU-Hyderabad between 2014-16. Later, he retired from the university. He also served as Vice-Chancellor, PDPEU, Gandhinagar, Gujarat and former V-C, GIETU, Gunupur, Odisha.

## జేఎన్టీయూ వీసీగా కిషన్‌కుమార్‌రెడ్డి

- 16 ఏళ్ల తర్వాత వర్సిటీ ప్రొఫెసర్‌కే ఉపకులపతిగా నియమించిన సర్కారు
- బాధ్యతల స్వీకరణ.. అధికారులతో భేటీ
- కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చిన వీసీ

## జేఎన్టీయూ వైస్‌చాన్స్‌లర్‌గా టీకేకే రెడ్డి

- ఉత్తర్వులు జారీచేసిన సర్కారు
- బాధ్యతలు స్వీకరించిన కొత్త వీసీ



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ) : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(జేఎన్టీయూ) వైస్‌చాన్స్‌లర్‌గా ప్రొఫెసర్ తడిసిన కిషన్‌కుమార్‌రెడ్డి(టీకేకేరెడ్డి) నియమితులయ్యారు. ప్రభుత్వం జీవో జారీచేసింది. ప్రభుత్వ ఉత్తర్వులందుకున్న ఆయన మంగళవారమే జేఎన్టీయూకు చేరుకుని ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. మూడేండ్లపాటు ఆయన వీసీగా కొనసాగుతారు. వాస్తవానికి నిరుడు మే 21న వీసీ పోస్టు ఖాళీ అయ్యింది. తొలుత బుర్రా వెకంటేశంకు ఇన్‌చార్జి వీసీ బాధ్యతలప్పగించారు. అనంతరం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి ఇన్‌చార్జి వీసీ బాధ్యతలప్పగించారు. మళ్లీ రెండోసారి సెర్చ్ సమావేశాన్ని నిర్వహించగా, సెర్చ్ కమిటీ సిఫారసుల మేరకు గవర్నర్ టీకేకే రెడ్డిని నూతన వీసీగా నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీచేసింది. అయితే వీసీ ఎంపిక ప్రక్రియ గతంలోనే జరగగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో నియామకానికి అడ్డంకి ఎదురయ్యింది. దీంతో వీసీ నియామకం కాస్త ఆలస్యమయ్యింది. విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యాప్రమాణాల పెంపునకు కృషిచేస్తా అని తడిసిన కిషన్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## డిగ్రీ కాదు.. నైపుణ్యమే కీలకం

- సత్తా ఉండేదే కాలేజీలకు గుర్తింపు
- బిల్డింగులు కాదు.. ఫ్యాకల్టీ ఉండాలి
- మెరుగైన నైపుణ్యమే గీటురాయి
- ఈ దిశగా సాంకేతిక విద్యకు మెరుగులు

'సాక్షి'తో జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి



వీసీగా బాధ్యతలు స్వీకరించిన టీకే రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

బిల్డింగులు కాదు.. బోధకులు ముఖ్యం

ఉద్యోగానికి నైపుణ్యమే కీలకం

## జేఎన్టీయూ హైదరాబాద్ వీసీగా టీకేకే రెడ్డి



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) హైదరాబాద్ ఉపకులపతి (వీసీ)గా ప్రొఫెసర్ టి కిషన్‌కుమార్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఇటీవల జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కోసం సెర్చ్ కమిటీ సమావేశమైన విషయం తెలిసిందే. ముగ్గురు ప్రొఫెసర్ల జాబితాను ప్రభుత్వానికి పంపించింది. వాటిని పరిశీలించి గవర్నర్ ఆమోదానికి ప్రభుత్వం పంపించింది. ప్రభుత్వ ప్రతిపాదనలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పరిశీలించి టి కిషన్‌కుమార్‌రెడ్డిని జేఎన్టీయూ హైదరాబాద్ వీసీగా ఆమోదించారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మూడేండ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు. మంగళవారమే ఆయన జేఎన్టీయూ హైదరాబాద్ వీసీగా బాధ్యతలను స్వీకరించారు. ఆయనకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, జేఎన్టీయూ హైదరాబాద్ ఇన్‌చార్జీ వీసీ వి బాలకిష్టారెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుతో పాటు అధ్యాపకులు, ఇతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# జేఎన్‌టీయూహెచ్ వీసీ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్‌గా ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి మంగళవారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు (వివిధ విభాగాల డైరెక్టర్లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు పాటుపడతానన్నారు. విద్యార్థుల అకడమిక్, పరిశోధనా ప్రగతికి అనువైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రొఫెసర్ కిషెన్ కుమార్ రెడ్డి మెకానికల్ ఇంజనీరింగ్‌లో విశేష అనుభవం కలిగిన శాస్త్రవేత్త. ఆయన జేఎన్‌టీయూహెచ్‌లో రెక్టర్‌గా (1994-2016), పండిట్ దీన్



దయాళ్ పెట్రోలియం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా (2016-2018) సేవలందించారు. ఎఐసీటీఈ, డీఆర్డీఎల్, డిఎంఆర్ఎల్, నాసా వంటి సంస్థలతో పరిశోధనలలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు (2010), ఐఎఎం మెడల్ (2018) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకిష్టా రెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.